క్లుప్తంగా

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఎన్నిక

కనగల్ : మండల పరిధిలోని జి యడవల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గౌని నరేష్, ప్రధాన కార్యదర్శిగా కందుల లక్ష్మయ్య, సభ్యులుగా దోటి సైదులు, పర్సనబోయిన వెంకటేశ్, నరేష్, ఉపేందర్, శేఖర్, సత్య, స్వామి, నరేందర్, హరిబాబు, స్వాతిరామ్, లింగస్వామి, ముత్యంలను ఎన్నికయ్యారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

చండూరు : కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి అన్నారు. బోడంగిపర్తి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన మాజీ ఎంపీటీసీ బొమ్మరగోని రామలింగయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున మంజూరైన రూ.2 లక్షల విలువగల ఇన్సూరెన్స్ చెక్కును కుటుంబ సభ్యులకు ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు కట్కూరి సత్తయ్య, వందుల భిక్షం, చనగాని వెంకన్న, వరికుప్పల సురేష్ పాల్గొన్నారు.

బుద్ధుడి జయంతి

నల్లగొండ: గౌతమ బుద్ధుడి జయంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని మర్రిగూడ బైపాస్ వద్ద బుద్ధుడి చిత్రపటానికి 13,14 వార్డుల కౌన్సిలర్లు ఊటుకూరు వెంకటరెడ్డి, బొజ్జ శంకరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కత్తుల సహదేవ్, బొజ్జ నాగయ్య, వెంకన్న, గోపి, లింగస్వామి, మేడి యాదయ్య, కతర్నాక్, కత్తుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

భాగవత సప్తాహం వేడుకలు ప్రారంభం

రామగిరి (నల్లగొండ): భాగవత సప్తాహం వేడుకలు నల్లగొండలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అక్కినెపల్లి లక్ష్మణరావు -శ్రీదేవి గృహంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సంపత్‌కుమార్ జీయర్‌స్వామి పాల్గొని సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు. అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విక్ వరుణం, మృత్సంగ్రహణం, అకురారోపణ, నివేదన కార్యక్రమాలు నిర్వహించారు.

పలువురికి సన్మానం

నల్లగొండ టౌన్ : పట్టణంలోని చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ వి.సుధాకర్‌ను గురువారం ఎల్ఐసీ బ్రాంచ్-2లో బ్రాంచ్ మేనేజర్ కొండూరు వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కిషన్‌నాయక్, జంగయ్య, మైథిలి, మదన్‌మోహన్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ఎల్ఐసీ నల్లగొండ బ్రాంచ్-1 సీనియర్ మేనేజర్ జయప్రకాష్‌రావు ఆధ్వర్యంలో గురువారం టీజీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ చంద్రమోహన్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ భారతదేశంలోనే అగ్రగామి సంస్థగా ఎల్ఐసీ వెలుగొందుతోందన్నారు. అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసనాయక్, రామచంద్రరావు పాల్గొన్నారు.

'సొంతింటి కల నెరవేరేందుకు రుణాలు ఇస్తాం'

నల్లగొండ రూరల్: పేదల సొంతింటి కల నెరవేరేందుకు రుణాలు ఇస్తామని రెప్కో హోమ్ లోన్స్ జీఎం ఎం.సెల్వకుమారస్వామి అన్నారు. గురువారం నల్లగొండలోని రామగిరి రోడ్డులో రెప్కో హోమ్ ఫైనాన్స్ సంస్థను ప్రారంభించి మాట్లాడారు. నల్లగొండ బ్రాంచ్‌తో కలిపి రాష్ట్రంలో 19 హోమ్‌లోన్ బ్రాంచ్‌లను ప్రారంభించినట్లు తెలిపారు. రిజర్వు బ్యాంకు నిబంధనల ప్రకారం సేవలు అందిస్తున్నామన్నారు. రూ.5 లక్షల నుంచి రూ.10 కోట్ల వరకు బ్రాంచ్ నుంచి 50 కి.మీ. పరిధిలో వారికి రుణాలు ఇస్తామని పేర్కొన్నారు. నెల జీతం లేని వారికి, అదేవిధంగా ఖాళీ స్థలాల పైన కూడా రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. హైదరాబాద్ రీజినల్ హెడ్ సుధీర్, మేనేజర్ బండ మనోజ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నిధులు మంజూరు

సాక్షి ఎఫెక్ట్..

శాలిగౌరారం: మండల సరిహద్దు మూసీనదిపై గురుజాల, మానాయికుంట గ్రామాల మధ్య నిర్మించిన హైలెవల్ బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న అప్రోచ్ రోడ్లవెంట ప్రమాద నివారణ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ఆర్అండ్‌బీ నిధుల నుంచి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేసింది. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి సర్కిల్ ఆర్అండ్‌బీ ఎస్ఈ ఎం.నరసింహ గురువారం 'సాక్షి'కి వెల్లడించారు. ఈ నెల 22న 'సాక్షి' దినపత్రికలో 'ప్రమాదకరంగా అప్రోచ్ రోడ్లు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వానికి నివేదిక అందించడంతో అత్యవసర పనుల కింద రక్షణ చర్యలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసినట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో పాడి గేదెలు మృతి

రామగిరి(నల్లగొండ): రోడ్డు ప్రమాదంలో పాడి గేదెలు మృతి చెందిన ఘటన గురువారం తిప్పర్తి మండలంలో చోటు చేసుకుంది. వివరాలు.. మండలంలోని అనిశెట్టి దుప్పలపల్లికి చెందిన దొంగరి శ్రీనివాస్ తన గేదెలను కేశరాజుపల్లి శివారులో మేపడానికి తీసుకెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో 4 గేదెలు మృతి చెందాయి.

క్రీడాకారుల్లో నైపుణ్యం పెరిగేలా..

- జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శిబిరాలు
- పలు క్రీడల్లో కోచ్‌ల సహాయంతో శిక్షణ



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో హాకీ ఆడుతున్న క్రీడాకారులు

చిట్యాల: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు, యువతీయువకులకు వేసవికాలంలో వివిధ క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు డీవైఎస్ఓ(జిల్లా యువజన క్రీడల శాఖ) ఆధ్వర్యంలో ఉచితంగా వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు, యువతి, యువకులు పలు క్రీడల్లో రాణిస్తున్నారు. ఈ వేసవి కాలంలో నల్లగొండ జిల్లాలోని పది కేంద్రాల్లో శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ నెల ఒకటో తేదీన ప్రారంభమైన క్రీడల శిక్షణ శిబిరాలు ఈ నెల 30వ తేదీతో ముగియనున్నాయి.

శిక్షణా కేంద్రాలు..

జిల్లాలో పది కేంద్రాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను అధికారులు ఏర్పాటు చేశారు. చిట్యాల మండలం ఉరుమడ్లలో హాకీ శిక్షణ శిబిరం, కనగల్‌లో వాలీబాల్, గట్టుప్పలలో బాడ్మింటన్, దేవరకొండలో సాఫ్ట్‌బాల్, నల్లగొండలో ఫుట్‌బాల్, ఖోఖో, షటిల్, వాలీబాల్, టెన్నిస్ క్రీడలకు వేర్వేరుగా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశారు. సుమారు యాభై నుంచి వంద మంది వరకు క్రీడాకారులు శిబిరాల్లో శిక్షణ పొందుతున్నారు. శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు అవసరమైన క్రీడా పరికరాలతోపాటు కోచ్‌ను సైతం క్రీడల శాఖ ఏర్పాటు చేసింది.

ఉరుమడ్లలో హాకీ శిబిరం

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో హాకీపై క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిబిరంలో అరవై మందివరకు గ్రామంలోని చిన్నారులు, యువతీ యువకులు శిక్షణ పొందుతున్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి పది గంటల వరకు కోచ్ గంగాపురం రాము ఆధ్వర్యంలో హాకీలో మెళకువలను క్రీడాకారులు నేర్చుకుంటున్నారు. శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు డీవైఎస్ఓ ఆధ్వర్యంలో హాకీ స్టిక్‌లు అందించారు. క్రీడాకారులకు అవసరమైన పౌష్టికాహారం అందించేందుకు పలువురు గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. క్రీడాకారులకు గుడ్లు, పండ్లు వంటి వాటిని ప్రతిరోజూ అందిస్తున్నారు. గ్రామంలోని హాకీ శిబిరాన్ని బుధవారం ఆ గ్రామంలో పర్యటిస్తున్న ఢిల్లీకి చెందిన శిక్షణలో ఉన్న అధికారులు సందర్శించారు.



ఉరుమడ్లలో శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులు

హాకీలో శిక్షణ పొందుతున్నా..



"మా ఉరుమడ్ల గ్రామంలో నిర్వహిస్తున్న హాకీ వేసవి శిక్షణ శిబిరంలో మొదటి రోజు నుంచి పాల్గొంటున్నా. నాకు హాకీలో రాష్ట్ర స్థాయిలో ఆడాలనే కోరిక ఉంది. కోచ్ మాకు హాకీలో మెళకువలు నేర్పుతున్నారు. త్వరలో హాకీ పోటీల్లో పాల్గొంటా.

-వై.యశస్విని. 6వ తరగతి, ఉరుమడ్ల. చిట్యాల మండలం

యాభై మందికి పైగా శిక్షణ తీసుకుంటున్నారు



"ఉరుమడ్ల గ్రామంలోని శిక్షణ శిబిరంలో యాభై మందికి పైగా యువతీయువకులు, చిన్నారులు పాల్గొంటున్నారు. క్రీడా శిక్షణ శిబిరాలు ప్రతియేటా నిర్వహిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభ వెలికి తీయవచ్చు.

-గంగాపురం రాము, కోచ్, ఉరుమడ్ల, చిట్యాల మండలం

ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



నకిరేకల్ : ఓటు అభ్యర్థిస్తున్న బాబన్న

నకిరేకల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ నకిరేకల్ పట్టణంలోని స్టడీ సర్కిల్, వివిధ ప్రాంతాల్లో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ బాబన్న, నూకల శంకర్‌రెడ్డి, మండల వెంకన్న, హర్షవర్ధన్‌రెడ్డి, పల్స శ్రీను, పందాల సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

కేతేపల్లి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో గురువారం బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. తాడోజు నర్సింహాచారి, అయితగోని అనిత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని పుల్లెంల గ్రామంలో బీజేపీ నాయకులు పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, వెంకట్‌రెడ్డి, హరీష్, స్వామినాథ్, రఘు, చింతయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమేందర్ రెడ్డికి ఓటు వేయాలి

మునుగోడు: నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు కొనసాగిస్తున్న గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి ఓటు వేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్, జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్ గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, నరేందర్ గౌడ్, సతీష్, శేఖర్, రాజారాం, యాదయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అనంతరామశర్మకు నివాళి



నకిరేకల్ : నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : సీపీఎం సీనియర్ నాయకుడు పెన్నా అనంతరామశర్మ పార్థివదేహాన్ని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బోనగిరి దేవేందర్, గోపి, సయ్యద్ జాఫర్ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం సీపీఎం నేత పెన్నా అనంతరామశర్మ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కందాల ప్రమీల, బిచేనపల్లి ప్రకాష్‌రావు, పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, యానాల కృష్ణారెడ్డి, బొజ్జ చినవెంకలు, గురు మహర్షి, వంటిపాక కృష్ణ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి



నల్లగొండ టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నల్లగొండ టౌన్: ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

శాలిగౌరారం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నోముల జనార్దన్, లోకసాని రంగారెడ్డి, వలిశెట్టి సైదులు పాల్గొన్నారు.

నల్లగొండ: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నకు ఓటేయాలని రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అన్నారు. గురువారం పట్టణంలోని గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.

బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించండి

నల్లగొండ టూటౌన్: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్వీ నాయకులు గురువారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో అధ్యాపకులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, నోముల క్రాంతియాదవ్, అంబటి ప్రణీత్, అఖిల్‌రెడ్డి, గణేష్, ఉమామహేశ్వర్, ఆంజనేయులు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ బాలనర్సింహస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చిట్యాల: పట్టణ శివారులోని శ్రీ బాలనర్సింహస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గరుడ ముద్ద, శ్రీలక్ష్మీనర్సింహస్వామి హోమం నిర్వహించారు. అనంతరం శ్రీ అండాలు సహిత బాలనర్సింహస్వామి ఉత్సవ విగ్రహాలను డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగించారు. ఆలయం ఎదురుగా కల్యాణ మండపంపైకి ఉత్సవ విగ్రహాలను చేర్చి అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కాకులారపు బొర్రారెడ్డి ఆధ్వర్యంలో కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. బంగారు పుస్తె మెట్టెలు, వెండి యజ్ఞోపవీతం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అందజేశారు. కల్యాణోత్సవాన్ని గుమ్మి వెంకటపాపిరెడ్డి-నిర్మల దంపతులు నిర్వహించగా అన్నప్రసాద వితరణ గోవాడ శ్రీనాథ్-సౌజన్య దంపతులు ఏర్పాటు చేశారు. డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, గుండెబోయిన సైదులుయాదవ్, రంగా వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.


మహనీయుల పురస్కారాలు ప్రదానం

నార్కట్‌పల్లి : మండలంలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన పంజాల శశికుమార్‌కు మహనీయుల పురస్కారం లభించింది. శశికుమార్ ఆరు సంవత్సరాలుగా రక్తదానం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో మాతృదేవోభవ -పితృ దేవోభవ ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవం సందర్భంగా మహనీయుల పురస్కారాలు (బెస్ట్ సర్వీస్) 2024 అవార్డును రెవెన్యూ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సందీప్‌బాగా, డాక్టర్ సంపత్‌కుమార్, టాలీవుడ్ నటుడు సంపూర్ణేష్‌బాబు, నవీన్ చేతుల మీదుగా శశికుమార్ అవార్డు అందుకున్నారు.

కేతేపల్లి: మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన మేరుగుమళ్ల రాజ్ ఉత్తమ సామాజిక సేవా అవార్డు అందుకున్నారు. రాజ్ నాలుగేళ్లుగా రక్తదానం చేయడంతోపాటు విరాళాల సేకరించి ఆపదలో ఉన్న పేదలకు ఆర్థిక చేయూతనందించడం వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. ఈయన సేవలకు గుర్తింపుగా మహనీయుల పురస్కారాన్ని నిర్వాహకులు అందజేసి సత్కరించారు.

కనగల్ : మండల పరిధిలోని మార్తినేనిగూడెం గ్రామపంచాయతీ పరిధి బండమీదిగూడెం గ్రామానికి చెందిన సమాచార హక్కు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బండమీది అంజయ్య, న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీలకు మహనీయుల అవార్డు దక్కింది. గురువారం హైదరాబాద్‌లోని జూబ్లిహిల్స్ చిరంజీవి బ్లడ్ బ్యాంకులో మాతృదేవోభవ-పితృదేవోభవ ఫౌండేషన్ కుర్మేటి నవీన్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ రెవెన్యూ సర్వీస్ ప్రపంచ రక్తదాత సంపత్‌కుమార్ చేతులమీదుగా వీరు అవార్డు అందుకున్నట్లు తెలిపారు.

కేంద్ర సర్వీసెస్ శిక్షణాధికారుల పర్యటన



విద్యార్థులు తయారు చేసిన బయోగ్యాస్ నమూనాను పరిశీలిస్తున్న శిక్షణాధికారులు

చిట్యాల : సెంట్రల్ సెక్రటేరియేట్ సర్వీసెస్‌కు ఎంపికై హైదరాబాద్‌లో శిక్షణ పొందుతున్న అధికారుల బృందం గురువారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో పర్యటించారు. గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వననర్సరీ, డంపింగ్‌షెడ్, వైకుంఠధామం, ఉపాధి హామీ పథకం, పండ్ల తోటల నిర్వహణ, పంటల పరిశీలన, రేషన్‌డీలర్లు, మహిళా సంఘాల పనితీరు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధన, ప్రాథమిక వైద్యశాల నిర్వహణ, క్రీడాకారుల శిక్షణ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు తీరును గ్రామస్తులు, ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సేకరించిన సమాచారాన్ని కలెక్టర్‌కు నివేదిక రూపంలో అందించనున్నట్లు శిక్షణ అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో శిక్షణ అధికారులు ఓంప్రకాష్, మహితిశర్మ, సుభాష్‌సింగ్, దెబర్తమాలిక్, అయూష్‌రాజ్‌తో పాటు చిట్యాల ఎంపీడీఓ జయలక్ష్మి, కార్యదర్శి సిద్ధి వీరసోమయ్య, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దూదిగామ స్వామి, ఉపాధ్యాయులు కోనేటి కృష్ణ, చింత శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి పుట్టినరోజు వేడుకలు



నల్లగొండ : మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు



నల్లగొండ : రక్తదానం చేస్తున్న నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి



నార్కట్‌పల్లి : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తిప్పర్తిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ: రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలు కేక్ కట్ చేశారు. గుమ్మల మోహన్‌రెడ్డితోపాటు పలువురు కౌన్సిలర్లు, కార్యకర్తలు సుమారు 160 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మనిమద్దె సుమన్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, కౌన్సిలర్లు, నాయకులు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, ప్రదీప్‌నాయక్, కరుణాకర్‌రెడ్డి, ఖయ్యూంబేగ్, భాస్కర్ గౌడ్, మాతంగి సత్యనారాయణ, చిన్నాల జానయ్య, బుర్రి రజితయాదయ్య, ఆలకుంట్ల మోహన్‌బాబు, ఆలకుంట్ల నాగరత్నం రాజు, మందడి శ్రీనివాసరెడ్డి, కత్తుల కోటి, గాలి నాగరాజు, కంచి మధుసూదన్, దుబ్బ అశోక్‌సుందర్, అల్లి సుభాష్‌యాదవ్, కత్తుల గిరిబాబు, ఇంతియాజ్ అలీ, గోలి రవి, ఇటికాల శ్రీనివాస్, ఇంతియాజ్ హుస్సేన్, అఫ్జల్, దుబ్బ రూప, నాంపల్లి భాగ్య, సూరెడ్డి సరస్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితోపాటు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ వెళ్లి మంత్రి కోమటిరెడ్డిని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

నల్లగొండ రూరల్: మంత్రి కోమటిరెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని పెద్దసూరారంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు అందజేశారు. కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ నాగరత్నంరాజు రక్తదానం చేశారు. ఎంపీటీసీ పెండెం పాండు రత్నమాల, వెంకటరాంరెడ్డి, పిల్లి యాదయ్య, పెండెం రామకృష్ణ, రామలింగం, నరేష్, జయమ్మ పాల్గొన్నారు.

తిప్పర్తి మండలంలో..

రామగిరి(నల్లగొండ): మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం తిప్పర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీపీ నాగులంచ విజయలక్ష్మి, బద్దం సుధీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ముత్తినేని శ్యాంసుందర్, వెంకటరమణారెడ్డి మంత్రిని హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కనగల్ : మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలను దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వద్ద గురువారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన పేరిట అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ఆలయం ఎదుట భారీ కేక్ కట్ చేశారు.

నార్కట్‌పల్లి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో కేక్ కట్ చేశారు. అనంతరం అనాథాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పుల్లెంల అచ్చాలు, కొమ్మనబోయిన మల్లేషం, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, జేరిపోతుల భారత్, ఐతరాజు యాదయ్య, వడ్డెగోని నర్సింహ, దార యాదయ్య, నేతగాని కృష్ణ, వరాల రమేష్, రేగట్టే నవీన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, అజాజ్, యానాల రాంరెడ్డి, వేముల నర్సింహ, సమద్, ప్రజ్ఞాపురం సత్తి, శ్రవణ్, లింగాల రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : మంత్రి కోమటిరెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హైదరాబాద్‌లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య శ్రీనివాస్ హైదరాబాద్‌లోని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం నకిరేకల్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డిని ధైద రవీందర్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, యాసా కరుణాకర్‌రెడ్డి, దుబ్బాక యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేతేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, కోట పుల్లయ్య, బీరం జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు



మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నల్లగొండ 30వ వార్డు కౌన్సిలర్ నవీన్‌గౌడ్

కట్టంగూర్ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కట్టంగూర్‌లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, వల్లపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, అన్నెబోయిన సుధాకర్, షేక్ ఇంతియాజ్, నోముల జనార్దన్, పాల్గొన్నారు.

చిట్యాల: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మున్సిపాలిటీ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మంత్రి కోమటిరెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో కేవీఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు, బస్టాండ్ వద్ద కొడాల వెంకట్‌రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. నయీం, సాయి, వినోద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య హైదరాబాద్‌లో మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆధ్యాత్మిక వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు ప్రారంభం

నకిరేకల్ : సనాతన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలు, ప్రాచీన ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని పాటించాలని విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ప్రతినిధులు పందాల వసంత, బి.సత్యవతి సూచించారు. నకిరేకల్‌లోని గీతా మందిరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఐదు రోజులు పాటు బాలబాలికలకు నిర్వహించనున్న ఆధ్మాత్మిక వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు గురువారం ప్రారంభయ్యాయి. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రారంభ ఉపాన్యాసం చేశారు. చిన్నప్పటి నుంచే నైతిక, ఆధ్మాత్మిక, మానవతా విలువలను నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో మాతృ శక్తి ప్రతినిధులు గుండా అరుణ, ఉయ్యాల సంధ్య, నాగలక్ష్మి పాల్గొన్నారు.

వానాకాలం సాగుపై అవగాహన

మునుగోడు: రైతులు ప్రభుత్వం అనుమతి కలిగిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని పులిపలుపుల ఏఈఓ ఎం. నర్సింహ గౌడ్ సూచించారు. గురువారం మునుగోడు మండలంలోని జమస్థాన్‌పల్లి గ్రామంలో విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం గుర్తింపు ఉండి ఎంఆర్పీ ధరలకు విక్రయించే దుకాణంలో రైతులు విత్తనాలు కొనుగోలు చేసి రశీదు తీసుకోవాలన్నారు. రశీదు ఉంటే ఆ విత్తనాలు మొలకెత్తకున్నా, దిగుబడి రాకున్నా కంపెనీ నుంచి పరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ముంత నగేష్, పంతంగి భిక్షం, ముంత లింగస్వామి, అందుగుల లింగయ్య, మారేష్, జాజుల స్వామి, యాదమ్మ, అండాలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.